# విజయవాడ కు త్వరలో విమాన సర్వీసులు

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**నంద్యాల హాస్పిటల్, జూలై 5, ప్రభాతవార్త:** విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడును మంత్రి టీజీ భరత్ కలిశారు. విజయవాడ నుండి కర్నూలు ఎయిర్ పోర్టుకు విమాన సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రాత్రి సమయంలో ఫ్లైట్‌ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టీజీ భరత్ తెలిపారు. ఈవిషయంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు త్వరలో ప్రారంభిస్తామని ఏడాదిలోపు రాత్రి సమయాల్లో విమానాలు ల్యాండింగ్ అయ్యేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తిచేయిస్తామని కేంద్ర మంత్రి చెప్పార న్నారు. ఈమేరకు పనులు ప్రారంభించాలని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. కర్నూలుకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తే ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హాబ్‌కు పారిశ్రామిక వేత్తలు రాకపోకలు సాగించేందుకు సౌకర్యంగా ఉంటుందని టీజీ పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తే ఇండస్ట్రీయల్ జోన్‌లో పరిశ్రమలు పెట్టెందుకు పారిశ్రామిక వేత్తలు అసక్తి చూపుతారన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నట్లు టీజీ భరత్ తెలిపారు.

# బైరెడ్డీ.. నీది ఏ పార్టీ..!

- అవినీతిపరులకు అండగా నిలుస్తావా...
- తండ్రి, కొడుకులు ఏకమయ్యారా...?
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరుటౌన్, జూలై05, ప్రభాతవార్త;** బైరెడ్డీ నీది ఏ పార్టీ.... టీడీపీ పార్టీ కండువా కప్పుకున్నావా... టీడీపీ పార్టీకి ఓటు వేయమని ఒక్కసారైనా అడిగావా, అసలు నియోజకవర్గంలో నీకు క్యాడర్ ఉందా.... ఏ అధికారంతో వైసీపీకి చెందిన అవినీతిపరులను దగ్గరతీసి టీడీపీరంగు పులమడం ఏమిటీ...? ఎవరైనా సరే అవినీతికి పాల్పడిన వారి బండారం బయటపెట్టేవరకు వదిఇపెట్టే ప్రసక్తేలేదని ఖబడ్దార్ అంటూ నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. గత రెండు రోజులుగా నందికొట్కూరు మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలను నిజం చేస్తూ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి స్వగృహంలో వైసీపీకి చెందిన మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డితో పాటు 16 మంది కౌన్సిలర్లు, ఇద్దరు కోఆప్షన్ మెంబర్లు బైరెడ్డి వర్గంలో చేరారు. దీంతో నందికొట్కూరు నియోజకవర్గంలో టీడీపీ పార్టీలో తేనెతట్ట కదిలినట్లయియంది. దీంతో అల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ టీడీపీ పార్టీ ఓడిపోవాలంటూ..

• వివరాలు 2లో

# చినుకురాలదు..చింత తీరదు..!

- ఎండుబారుతున్న మొక్కజొన్న పైరు..
- 2,128 హెక్టారులలో సాగు ప్రశ్నార్థకం..
- ఆందోళనలో అన్నదాతలు

ఖరీఫ్ సీజన్ రైతన్నలపాలిట శాపంగా మారింది. వర్షం లేక పంటలు ఎండుబారుతున్నాయి. పెట్టుబడులు భారమైనా ఖరీఫ్ సీజన్‌లో వివిధ పంటలను సాగుచేసిన రైతాంగానికి కన్నీరే మిగిలిస్తోంది. దీంతో అన్నదాతలు అందోళన చెందుతున్నారు. ఈ కోవలోనే పాములపాడు మండలంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాధారణం సాగు విస్తీర్ణం 8,623 హెక్టార్లు ఉండగా 2,128 హెక్టార్‌లలో పంటలను సాగుచేసినట్లు వ్యవసాయ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత నెల రోజుల నుంచి చినుకురాలక, చింతతీరక అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నిఇన్నికావు. మండల పరిధిలోని ఎర్రగూడూరు, కంబాలపల్లి, వేంపెంట, బానకచర్ల, బానుముక్కల, మిట్టకందాల, మద్దూరు, వనాల, రుద్రవరం, ఇస్కాల, పాములపాడు, చెలిమిల్ల,లింగాల గ్రామాల్లో వర్షాలు లేకపోవడంతో మొక్కజొన్న పైరు ఎండుబారుతుంది. పంటలను కాపాడుకునేందుకు రైతన్నలు అయిల్ ఇంజన్ల ద్వారా, మోటర్ల ద్వారా సాగునీటిని అందిస్తున్న ఫలితం లేకపోతుంది. ఖరీఫ్ సీజన్ రైతన్నలపాలిట శాపంగా మారడంతో వరుణు కటాక్షం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించింది.



**పాములపాడు, జూలై 5, ప్రభాతవార్త:** మండలంలోని 2,128 హెక్టార్‌లలో సాగు ప్రశ్నార్థకం: మండలంలోని అయా గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన 2128 హెక్టార్‌లలో పంట ప్రశ్నార్థకంగా మారింది. మొక్క జొన్న 1980 హెక్టార్‌లలో పత్తి 51 హెక్టార్‌లలో, సోయాబిన్ 84 హెక్టార్‌లలో, కంది 7 హెక్టార్‌లలో, పసుపు 4 ఇతర పంటలు 2 హెక్టార్‌లలో సాగుచేశారు. అంతే కాకుండా బావుల కింద 870, కెసి అయకట్టు కింద 784, వర్షాధారం కింద 474 హెక్టార్‌లలో పంటలను సాగుచేయగా వర్షాలు ఆశించినస్థాయిలో లేకపోవడంతో పెట్టినపెట్టుబడులు గల్లంతేనా అని అన్నదాతలు దిగాలు చెందుతున్నారు. మండలంలోన ప్రధానంగా వరి, మొక్కజొన్న, పసుపు, పత్తి, కంది పంటలను విస్తారంగా సాగుచేస్తారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్న ఆశతో ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగుచేయగా రైతుల ఆశలు అడియాశలయ్యాయి. నైరుతి రుతుపవనాల జాడలేకపోవడంతో అన్నదాతలు మేఘాల వైపు చుస్తు వర్షం ఎప్పుడు కురుస్తుంగా అని ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా చినుకురాలక చింతతీరక ఆరుగాలం కష్టాన్ని నమ్ముకొని పంటలను పండించే రైతన్నలను ఖరీఫ్ ముంచుతుందా లేక గట్టెక్కిస్తుందా అన్నది వేచిచూడాల్సిందే.

## దక్షిణాయనంకు శుభసూచికం..

# ఆషాడం..!

- ఆషాడం శూన్యమాసం..శుభకార్యాలు శూన్యం..
- నేటి నుంచి ఆషాడమాసం ప్రారంభం..

**కోసిగి, జూలై 5, ప్రభాతవార్త :** హిందూ కాలమాని ప్రకారం సంవత్సరంలో రెండు యానాలు ఉంటాయి.. ఒకటి ఉత్తరాయనం, రెండు దక్షిణాయనం.. ఈ రెండు యానాలలో ప్రసిద్ధమైన దక్షిణా యానికి శుభసూచికంగా నిలుస్తోంది ఆషాడమాసం.. ఆషాడమాసం నేటి నుండి మొదలవుతుంది..దీనికి ఎన్నో విశిష్టతలు ఉన్నాయి.. ఆషాఢమాసాన్ని శూన్యమాసంగా భావిస్తారు.. అందుకే ఈ ఆషాఢంలో వివాహాది శుభకార్యాలు చేయరు. నేటి నుంచి ఆషాఢమాసం ప్రారంభం..

**ఈ మాసంలో అనేక పర్వదినాలు ఉన్నాయి:** ఆషాఢ శుద్ధ ఏకాదశి విష్ణు ఆరాధనకు అత్యంత ముఖ్యమైన తిధి.. దీనికి తొలి ఏకాదశి అని పేరు.. ఇక్కడి నుంచి ఇక ప్రతి వారానికి లేదా ప్రతి 15 రోజులకొకసారైనా ఏదో ఒక పండుగ, వ్రతం, పూజ ఉంటుంది.. తొలి ఏకాదశి నుంచి చాతుర్మాస్యవ్రతం ప్రారంభిస్తారు.. ముఖ్యంగా దక్షిణాయనం ప్రారంభమయ్యేది ఈ మాసంలోనే.. ఆషాఢమాసంలో అందరూ గోరింటాకు తప్పకపెటుకోవాలని ఆయుర్వేద శాస్త్రజ్ఞులు చెబుతారు..

**ఆషాఢ పూర్ణిమే గురు పౌర్ణమి:** వ్యక్తికి జ్ఞానజ్యోతిని చూపిన వాడు గురువైతే, లోకానికి జ్ఞానరాశిని అందించిన మహానుభావుడు వేదవ్యాసుడు.. గురుపౌర్ణమిరోజున వేద వ్యాస మహర్షిని తమ గురువులలో చూసి వారిని ఆరాధిస్తారు.. అలాగే షిరిడి సాయిబాబాను కూడా ఈ రోజునఅత్యంత భక్తితో పూజిస్తారు.. ఇక తెలంగాణలోనైతే గ్రామ దేవతలకు ప్రతి ఇంటి నుంచి వైభవంగా నివేధన(బోనం)తీసుకెళ్లి అర్పించి బోనాలు మొదలయ్యేది ఈ ఆషాఢ మాసంలోనే..మరీ ముఖ్యంగా సమస్త జగత్తుకు పరిపాలకుడైన పూరి జగన్నాధుడిరథయాత్ర జరిగేది కూడా ఈ మాసంలోనే.. అమ్మలు గన్న అమ్మ, ముగ్గురమ్మల మూల పుటమ్మ జగజ్జననీ సకల జీవులకు ఆహారంఅందించిన శాకంబరీదేవిగా దేశమంతటా దర్శనమిచ్చేది ఈ ఆషాఢ మాసంలోనే.. ఈ మాసంలో శాకంబరీ నవరాత్రులు కూడా చేస్తారు. వైఖానస సంహిత ప్రకారం ఈ ఆషాఢమాసంలో సప్తమాతలు అంటే మహిషాసుర మర్ధిని, దుర్గాదేవిని, భైరవ, వరహా, నారసింహులయొక్క ఆరాధన చేయాల్సి ఉంటుంది.. ఇక కొత్తగా పెళ్లైన వధువును పుట్టింటికి తీసుకువెళ్లేది ఆషాఢమా సంలోనే.. ఈ మాసంలో కొత్తగా పెళ్లైన దంపతులను దూరం గా ఉంచుతారు.. అమ్మాయిని పుట్టింటికి తీసుకువెళ్లుతారు.. ఆషాఢ మాసంలో స్త్రీ నెల తప్పితే9నెలలు తరువాత అంటే వేసవి కాలంలో మార్చి నుంచి మే మధ్య కాలంలో ప్రసవం జరుగు తుంది.. సాధారణంగానే ఉష్ణోగ్ర తలు అధికంగా ఉంటాయి..వేసవిలో మరింత విజృంభిస్తాయి..అప్పుడే పుట్టిన శిశువుకు ఈ వేడి వాతావరణం బాగా ఇబ్బంది కల్గిస్తుంది..శిశువు ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది.. తల్లి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.. ఇది తల్లిబిడ్డల ఆరోగ్యానికి ఏ మాత్రం శ్రేయస్కారం కాదు.. అందుకే ఆషాఢమాసంలో కొత్త దంపతులను దూరంగా ఉంచుతారు.. మాతశిశు సంక్షేమమే దేశ సంక్షేమానికితొలిమెట్టు అన్నది మన పూర్వీకులు ఆలోచన.. అందుకే ఈ సంప్రదాయం.. ఆషాఢమాసంలో తొలకరి మొదలై వర్షాలు పడుతాయి.. ఇంట్లో అందరూ వ్యవసాయ పనుల మీద పొలానికి వెళ్లినా, కొత్తగా పెళ్ళైనజంట కలిసి గడపటానికి ఇష్టపడతారు.. వ్యవసాయ కుటుంబాల్లో అందరు కలిసి పని చేయకపోతే, చాలా ఇబ్బందులు పడవలసివస్తుంది.. అందుకే కొత్త కోడలిని పుట్టింటికి పంపేస్తారు.. కొత్త అల్లుడు అత్తవారింటి గడప తొక్కకూడదన్న సంప్రదాయం కూడాఇందుకే వచ్చింది.. శూన్య మాసం అంటే భయాలను కలిగించేందుకు వచ్చింది కాదు.. శాస్త్రీయ కారణాల వల్ల ఆషాఢాన్ని శూన్య మాసంగా నిర్ణయించారు పెద్దలు.. ఈ నెల రోజులు ఎలాంటి శుభకార్యాలు జరపరు.. గ్రామ దేవతలు, అదే విధంగా అమ్మవార్లను చల్లబరిచేందుకు, ప్రశాంతంగాకనిపించేందుకు ఆకుకూరలు, కాయగూరలతో అలంకారం చేస్తారు..ఎన్నో విశేషాలు దాగి ఉన్న ఆషాఢమాసమంటే అందరికి ఇష్టం..

# పదవుల కోసం.. కుమ్ములాటలు..!

- వర్గ పోరులో ఎవరికి వారే యమునతీరే
- కార్యకర్తలను కూలిలుగా అవమానించిన నాయకులు
- అదిష్టానం ఆదేశాలు లేకున్న ఇంచార్జీలను ప్రకటించిన నేతలు
- అసంతృప్తితో రగిలిపోతున్న కార్యకర్తలు, సీనియర్ నాయకులు
- ఈనెల 8న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రాజమండ్రి సమావేశంలో చర్చ
- పార్టీ క్యాడర్ ఉన్న సరైన న్యాయకత్వంలేని బిజెపి
- ఒంటరి న్యాయకత్వంతో దూరమవుతున్న పార్టీ అభిమానులు
- ఎస్సీ,ఎస్టీలకు బిజెపి జెండా మోసే అవకాశం దక్కేనా




రాష్ట్రంలో ఎన్‌డిప కూటమి అధికారంలోకి వచ్చిన సంబరాలు జనసేనా, టిడిపి, బిజెపి పార్టీ సీనియర్ నేతలు మునిగి తెలుతుంటే మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఇంచార్జీల పదవుల కోసం కుమ్ములాడుతున్న తీరుపై ఏకంగా పార్టీ క్యాడర్ దెబ్బతీసుకునే విదంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. నంద్యాల జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో పార్టీ క్యాడర్ కోసం పనిచేసిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులకు అవకాశం దక్కకపోవడంతో అసంతృప్తితో రగలిపోతున్నారని చెప్పవచ్చు.

**ఆత్మకూరు జూలై 5,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో వర్గ పోరుతో ఎవరికి వారే యుమున తీరుగా పరిపాలన కొనసాగిస్తున్నారని చెప్పవచ్చు. కార్యకర్తలను సమావేశాలకు తీసుకోని వస్తే కూలీలుగా చిత్రీకరించి అవమానించడం సరైంది కాదని అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. మరో నియోజకవర్గంలో పార్టీ కోసం కొన్ని సంవత్సరాల నుంచి జెండా మోసిన బిజెపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ కమిటి తిర్మాణానికి వెళ్లితే రౌడిలను తీసుకోని వచ్చారంటూ మరో విమర్శలు చేసి కార్యకర్తల మనోబావాలను దెబ్బతీయడం జరిగిందని పలువురు సీనియర్ నాయకులు అవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలు నియోజకవర్గ కమిటిలు వేయాలని సమాచారం ఇవ్వకపోయిన కొంత మంది నాయకులు, మండల కమిటిలు వేయబోయి నియోజకవర్గ స్థాయి కమిటిలు వేశారనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. ఈనెల 8వతేదిన రాజమండ్రిలో జరిగే బిజెపి కూటమి సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తరలివెళ్లానున్నారు. ఈ విషయం రెండు నియోజకవర్గలలో వివాదస్పదంగా మారడంతో బిజెపి రాష్ట్ర స్థాయి సమావేశాలలో దుమ్ముదూమారం లేవనున్నట్లు మరో సమాచారం. అదిపత్య పోరులో పార్టీ క్యాడర్‌ను కాపాడాల్సిన నాయకత్వం ఉన్న నాయకుడు లేకపోవడంతో మూడు వర్గాల మద్య నలుగుతున్న రాజకీయానికి బిజెపి పార్టీలో ఎవరివార కమిటిలు వేసుకుంటూ నిర్ణయం తీసుకుంటున్నట్లు పార్టీ ఆదిష్టానం అగ్రహాం వ్యక్తం చేస్తున్నట్లు మరో సమాచారం. ఏదిఏమైన్నప్పటికి ఓ నియోజకవర్గంలో ఒంటరి న్యాయకత్వం చేయడంతో బిజెపి పార్టీకి ఓటు బ్యాంకు ఉన్నప్పటికి ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన యువనాయకుల నుంచి సీనియర్ నాయకుల వరకు దూరమవుతున్నారు. ఏదిఏమైన్నప్పటికి మండల కమిటిలు వేయాల్సిన పార్టీ ఆదిష్టానం నేతలు అసెంబ్లీ ఇంచార్జీల కమిటిలు వేయడంతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా సీనియర్ నాయకులు ఎడముఖం, పెడముఖం పెట్టుకోని అంతర్గత విబేదాలతో వర్గపోరు కొనసాగుతూ కార్యకర్తలో రగులుతున్న అసంతృప్తిగా మారిందని అదే పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు టీ హోటల్స్ దగ్గర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాలలో చర్చించుకోవడం విశేషంగా మారిందని చెప్పవచ్చు. బిజెపి రాజకీయ సమావేశాలకు నూతన కమిటి ఏర్పాటుకు విశ్వహిందు పరిషత్ దూరంగా ఉండాల్సినప్పటికి నియోజకవర్గలలో జరిగే రాజకీయ ఇంచార్జీలను నియమించే క్రమంలో విశ్వహిందు పరిషత్ కమిటి అక్కడికి ఎందుకు వచ్చిందని ఆ పార్టీ నేతలు ప్రశ్నించుకుంటున్నారు. సభ్యత్వం ఎన్నో సంవత్సరాల నుంచి కడుతున్న ఎస్సీలకు, గిరిజనులకు ఎలాంటి అవకాశాలు కల్పించలేదు. ఇటివలే జరిగిన అసెంబ్లీ ఇంచార్జీల పదవులను రద్దుచేసి ప్రజానిరుపణ ఉన్న సీనియర్ నాయకులను ఎంచుకోని నియోజకవర్గ ఇంచార్జీలుగా బాధ్యతలు అప్పగించాలని పలువురు సీనియర్ నాయకులు వాపోతున్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బిజెపి సమావేశంలో ఈ విషయాని రచ్చ చేసేందుకు సిద్దమవుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

## శ్రీశైలదేవస్థానంలో బయటపడిన ..

# పురాతన శివలింగం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై05, ప్రభాతవార్త**

శ్రీశైలందేవస్థానం పరిదిలోని యాంపిధియటర్ సమీపంలో దేవస్థానం నూతనంగా సిసి రోడ్డు,సపోర్ట్‌వాల్ నిర్మాణానికి జేసిబితో పనులు నిర్వహిస్తుండగా పురాతన శివలింగ బయటపడింది. శివలింగంతోపాటు అదే రాయిపై నందీశ్వరుడి విగ్రహం చెక్కబడింది. బయటపడిన శివలింగం పక్కనే లిపితో రాసి ఉన్నా శాసనం గుర్తులు కూడా ఉన్నాయి. బయటపడిన పురాతన శివలింగాన్ని దేవస్థానం అధికారులు పరిశీలించి శివలింగం పక్కనే ఉన్న శాసన లిపిని ఫోటోలు తీసి మైసూర్ ఆర్కియాలజీ శాఖకు అధికారులు పంపించారు. బయటపడిన పురాతన శివలింగం వద్ద ఉన్న శాసన లిపి 14,15,వ శతాబ్ధానికి చెందిన తెలుగు లిపిగా గుర్తించారు. అయితే ఇదే ప్రాంతంలో గతంలో చతుర్ముఖ లింగం కూడా బయటపడింది. అలానే గతంలో క్షేత్రంలోని పంచమఠాల పునర్ నిర్మాణ సమయంలో కూడా పలు తామ్రశాసనాలు బంగారు,వెండి నాణేలు కూడా బయటపడ్డాయి. ఇప్పుడు అదే రితిలో పురాతన శివలింగం బయటపడడం గొప్ప విశేషంగా భక్తులు దేవస్థానం అధికారులు బావిస్తున్నారు.



## వైభవంగా మద్దిలేటిస్వామి తిరుచ్చి వేడుకలు



**బేతంచెర్ల, జూలై 5, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి క్షేత్రంలో శుక్రవారం వైభవంగా స్వామివారి తిరుచ్చి వేడుకలు జరిగాయి. తెల్లవారుజాము నుంచే స్వామిఅమ్మవార్లకు అర్చకులు, వేదపండితులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో స్వామివారి పల్లకిసేవను మంగళవాయిద్యాల మధ్య భక్తిశ్రద్ధలతో ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమావాస్య ఈరోజుతో ముగుస్తోంది

- నంద్యాలలో రేపు ఏమి జరగబోతుంది...
- 18 మంది వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో చేరుతున్నారా?
- నంద్యాలకు చేరుకున్న రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** సూర్యోదం కోసం ఎదురుచూపులు చుస్తున్న వైసీపీ కౌన్సిలర్లు నిజంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారా? వైసీపీ కౌన్సిలర్లు నిజంగా తెలుగుదేశం పార్టీలో చేరితే 20 సంవత్సరాలుగా నమ్ముకున్న మా పరిస్థితి ఏంటని టిడిపి వార్డు ఇంచార్జీలలో అయోమయం. టిడిపిలో చేరితే వైసీపీ కౌన్సిలర్స్‌కు లాభం, టిడిపిని నమ్ముకున్న ఇంచార్జీలకు నష్టం.. మధ్యవర్తులకు లాభం, వైసీపీ పార్టీకి నష్టం. నంద్యాల పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ సాగుతుంది. ఒక్కొక్కరు ఒక్కోవిధంగా చెప్పుకుంటున్నారు. కొందరు ఐదుమంది అని, మరికొందరు వైసీపీలో ఐదు మంది తప్ప అందరు వస్తారని, మరి కొందరు 18 మంది వస్తారని చర్చించుకుంటున్నారు. రేపటికోసం ఎదురుచుస్తున్నవారికి పెద్దాయన ఊహగానాలు పటాపంచలు చేస్తు ఏవరి పార్టీలో చేరుచకోకుండా ఉంటారో వేచిచుద్దాం.

## బొజ్జా ఇంటికి మంత్రి ఫరూక్



**నంద్యాల, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పట్టణంలోని సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఇంటికి రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వచ్చారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో తన విజయానికి సహకరించినందుకు బొజ్జాదశరథరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురు నేతలు సమాలోచనలు చేశారు. ఈబేటిలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

# వెనుకబడిన ప్రాంతాల అభ్యున్నతికై సంపూర్ణత అభియాన్

- ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి
- వెనుకబడిన ప్రాంతాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం
- జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి,సిపిఓ హిమ ప్రభాకర్‌రాజు



**హొళగుంద,జూలై 5,ప్రభాతవార్త**

వెనుకబడిన ప్రాంతాల అభ్యున్నతే సంపూర్ణత అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన హొళగుందలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వెనుకబడిన ప్రాంతాల అభ్యున్నతి కొరకై సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నీతి అయోగ్ సంస్థ నిర్వహించిన వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏర్పాటు చేసిన(అస్పి రేషనల్ బ్లాక్స్)సంపూర్ణత అభియాన్ కార్యక్రమం కొరకు గత డిసెంబర్ మాసం ఢిల్లీకి వెళ్లడం జరిగిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 53మండలాలు ఉండగా హొళగుంద,మద్దికెర,చిప్పగిరి మండలాలు ఎంపిక కావడం జరిగిందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో మొదటి దశలో భాగంగా ఆరు అంశాల్లో అనగా గర్బిణీస్త్రీల యాంటినేటల్ రిజిస్ట్రేషన్,మధుమేహంకి సంబంధించిన పరీక్షలు,హైపర్ టెన్షన్‌కి సంబంధించిన పరీక్షలు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షీభారాణి మాట్లాడుతూ ప్రోగ్రాం కింద న్యూట్రిషన్ తీసుకుంటున్న గర్బిణీ మహిళలు,చిరుధాన్యాల్లో సజ్జలు,రాగులు,జొన్నలు,కొర్రలు,గోధుమలు ఉన్న పోషక విలువలను తెలియజేశారు. వ్యవసాయం మీద ఆధారపడుతున్న రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల జనరేషన్,రివాల్వింగ్ ఫండ్ అందుకున్న స్వయం సహాయక సంఘాలను మరింత ఎక్కువ సంఘాలుగా పెంపొందించడం,గ్రామస్థాయిలోనే డిజిటల్ సేవలను అందించడం అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని జడ్‌పి సిఈఓ గ్రామప్రజలకు సూచించారు. వెనుకబడిన ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని సిపిఓ హిమ ప్రభాకర్‌రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నీతిఅయోగ్ సంస్థ నిర్వహించిన సంపూర్ణత అభియాన్ 39అంశాలలో నిర్వహించగా ఇందులో ప్రధానంగా ఆరు అంశాలను విద్య,వైద్య ఆరోగ్య,పౌష్టికాహారం, సాధికారత,వ్యవసాయ,డిజిటల్ సేవల రంగాల్లో జూలై 4వ తేదీ నుండి సెప్టెంబరు 30వ తేదీ వరకు వందశాతం పారదర్శకతంగా పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజల జీవన పరిణామాలను పెంపొందించి వారిని ఆరి ్క,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తొలుత విద్యార్థులు,ఆశావర్కర్స్,అధికారులు కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారంగా ఏర్పడగా ఎంపిడిఓ ప్రతిజ్ఞ చేయించారు. సంపూర్ణత అభియాన్ యొక్క అన్ని సూచికలో నా బ్లాక్ సంతృప్తితను సాధించేలా కృషి చేస్తానని మరియు దోహదపడతానని మరియు నా బ్లాక్‌ను ఆరోగ్యకరమైన సాధికారత మరియు సంపన్న సమాజం వైపు నడిపిస్తానని,దానిని ఆకాంక్షనుండి స్పూర్తిదాయకంగా మార్చడానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జెడ్పి హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. తదనంతరం వ్యవసాయ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సలీంభాషా,పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసులు,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సత్యవతి, ఎంపిడిఓ ఆజాద్ అహ్మద్,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్,మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్,సర్పంచ్ చలవాది రంగమ్మ,ఎంపిపి నూర్జహాన్‌బి,జడ్‌పిటిసి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డీ.. నీది ఏ పార్టీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అహర్నిశలు కృషి చేసిన వైసీపీ నాయకులను, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రధాన అనుచరుడు నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకంరరెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లను టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్లుయి బైరెడ్డి చెప్పుకురావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నన్ని రోజులు చైర్మన్ తన అధికార అహంకారంతో చేసిన అరాచకాలు పట్టణ ప్రజలకు తెలుసునన్నారు. చైర్మన్ చేసిన అవినీతిపై ఎన్ని ఆరోపణలు వచ్చాయో పట్టణ జ్రలకు తెలుసునని చెప్పారు. స్థల దాత జువ్వాది సుంకన్నగౌడ్ ఇచ్చిన స్థలాన్ని కనుమరుగు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారిలా అవతారం ఎత్తి తనకు లబ్ధి చేకూరే స్థలంలో మున్సిపాలిటీ భవనాన్ని మార్చాలని కుట్రపన్నిన చైర్మన్‌ను టీడీపీలోకి ఆహ్వానిస్తున్నామని బైరెడ్డి ప్రకటించడం టీడీపీ పార్టీకి చెడ్డపేరు తేవడమేనన్నారు. కొడుకు పెత్తనం అయిపోయిందనుకుంటే ఇక తండ్రి అధికార పెత్తనం కోసం పాకులాట మొదలయ్యిందన్నారు. ఏదైనా సరే అధికారం చేయి జారిపోకూడదని, నందికొట్కూరు ప్రజలు తమ గుప్పిట్లో ఉండాలని తండ్రి, కొడుకులు కుట్ర చేశారనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. టీడీపీ పార్టీ క్రమశిక్షణ పార్టీ అని, చేరికలకు ఒక పద్ధతి నియమ, నిబంధనలు ఉంటాయని, తండ్రి కొడుకులు ఏకమై కూటమిగా ఏర్పడి అవినీతిపరులను చేర్చుకునే వారిని టీడీపీ పార్టీ గుర్తించదన్నారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నియోజకవర్గంలో క్యాడర్ లేనందువల్ల అవినీతిపరులను తన వద్దకు చేర్చుకొని వారికి టీడీపీ ముసుగు కప్పుతున్నారన్నారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి తమ నాయకుడు నారా లోకేష్ రెడ్‌బుక్‌లో నమోదయ్యిందన్నారు. టీడీపీ పార్టీ ఓటమికి కృషి చేసిన వారిని బైరెడ్డి రాజశేఖరప్రెడ్డి తన పంచన చేర్చుకోవడంపై పార్టీ అధిష్టానానికి తీసుకెళ్తానన్నారు. టీడీపీ పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్త నాయకులను పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ వీరంప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైఎస చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌బాష, భాస్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, గిరీశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పలుచని మహేశ్వర్‌రెడ్డి, జాకీర్‌బాషా, జమీల్, వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి పై దుర్భషలాడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి




**బనగానపల్లె, జూలై 5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జె.వెంకటకృష్ణుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి మాట్లాడుతూ విధి నిర్వహణలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సమయంలో కొలిమిగుండ్ల మండలం కోరుమానుపల్లె గ్రామానికి చెందిన చౌకదుకాణం డీలర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి పాఠశాలకు వచ్చి రేషన్ బియ్యం పాఠశాల తరగతి గదిలో భద్రపరుచుకుంటానని అడగాగ ఎంఈవోని అడుగుతానని ఉపాధ్యాయుడు చెప్పగా ఆవేశంతో డీలర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లను అసభ్య పదజాలంతో బండబూతులు తిడుతూ దాడికి ప్రయత్నించి భయభ్రాంతులకు గురిచేయడం అనాగరిక చర్య అని ఇది ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు కన్నీళ్లు పెట్టుకుని మానసిక ఒత్తిడికి గురయ్యారని సంఘటన కారకులైన వారి పై కఠిన చర్యలు తీసుకోకుండా విద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మంచి పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్రమైన వృత్తిలో ఉండే ఉపాధ్యాయులను గౌరవించే పద్ధతి ఇదేనా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చిన్న చిన్న విషయాలకే ఉపాధ్యాయుల పై క్షణం ఆలోచించకుండా విచారణ చేపట్టి చర్యలు తీసుకునే ఉన్నతాధికారులు మరి ఉపాధ్యాయుడిని ఇంతగా దూషించిన వారి పై తక్షణమే చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. కావునా జరిగిన సంఘటన పై విచారణ జరిపి విజయ్‌భాస్కర్‌రెడ్డిని అతని అనుచరుడి పై కేసు నమోదుచేసి అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయుడికి రక్షణ కల్పించాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. లేనిపక్షంలో జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదనరావు మాట్లాడుతూ సమాజంలో టీచర్లను చులకన భావనతో చూస్తూ ఉపాధ్యాయుల పై దాడిచేస్తూ వారిపైనే తిరిగి కేసులు పెడుతూ రకరకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఉపాధ్యాయుల పరిస్థితి రోజు రోజుకు దయనీయస్థితికి మారిపోతుందని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, యాగంటప్ప, వి.రమణ, గోవింద నాయక్, బాలాజీ నాయక్, శేఖర్, రఫి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు అవసరం -డాక్టర్ ఖాద్రి



**గోనెగండ్ల జూలై 5 ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాకాలంలో విషజ్వరాలు, వాంతులు, బేదులు, డెంగ్యూ, టైఫాయిడ్,మలేరియా,వంటి సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి ఆయూష్ యూనాని వైద్యులు ఎస్ఏఎస్ ఖాద్రి తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ఏఎస్ ఖాద్రి మాట్లాడుతూ మండల కేంద్రమైన గోనెగండ్లలోని సీజనల్ వ్యాధుల్లో పలురకాల విషజ్వరాలు వచ్చినా భయాందోళనకు గురి కావొద్దని ఆయన తెలిపారు.వ్యాధుల భారిన పడకుండా ఉండాల ంటే పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.తమ ఇండ్ల ముందు మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.ఇంట్లో ఎప్పటికప్పుడు వెడివెడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు.రోజు వ్యాయాము చేయడం,రాత్రి వేళ తప్పనిసరిగా నిద్ర పోయే సమయంలో దోమతెరాలు వాడాలి అన్నారు.ఇలా చేయడం వల్ల అనేక రకాల వ్యాధుల నుంచి బయట పడడం జరుగుతుందని తెలిపారు.బోజనం ముందు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.విషజ్వరాలు వచ్చినప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చాగలమర్రి, జూలై 5, ప్రభాతవార్త:** అతిసార బారిన పడి మరణాలు సంభవించుకుండా ప్రతిఒక్కరు తమ పరిసర ప్రాంతాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి సుల్తానా తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో అతిసార వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యబృందం ర్యాలీ నిర్వహించి అక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అతిసార పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు అతిసార నివారణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఎప్పటికప్పుడు చేతులు శు భ్రపరుచుకోవడం, నీటిని కాచి వడపోసి వినియోగించుకోలన్నారు. ఆరోగ్య కార్యకర్తలచే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో నర్మద, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, సచివాలయ కార్యదర్శి నాగార్జున, ఆరోగ్య కార్యకర్త నూర్జహాన్, ఆశా కార్యకర్తలు నాగమణి, వెంకటేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం




**డోన్,జూలై5,ప్రభాతవార్త**

యోగాతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం వస్తుందని డోన్ ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు ప్రసిడెంట్ మాదమ్మ,పౌండర్ రాజ సుజాత,మాజీ ప్రసిడెంట్ సుమిత్రా శైలజాలు అన్నారు.శుక్రవారం రోజు పట్టణంలోని మోడల్ స్కూల్ నందు 10 రోజుల పాటు నిర్వహించిన యోగా క్లాసులలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.యోగా వల్ల కలిగిన ఉపయోగాలను వారు వివరించారు.యోగా అవవ్యకతను తెలియజేశారు.4వేల రూపాయల విలువ చేసే అవార్డులను ప్రధానం చేశారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత తీరాలకు చేరాలని వారు అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జాస్సియా,యోగా టీచర్ సోను,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై దుర్భాలాడిన టిడిపి నాయకున్ని అరెస్టు చేయాలి

- ఉపాధ్యాయులపై బెదిరింపులకు దిగితే సహించబోం
- మంత్రి దృష్టికి ఉపాధ్యాయ సంఘాలు

నంద్యాల విద్య, జూలై 5, ప్రభాతవార్తః ప్రభుత్వాలు, పార్టీలు ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడితే గతంలో ఏర్పడిన పరిస్థితులు పునరావృతం అవుతాయని రాష్ట్ర ఎస్టీయు, యూటిఎఫ్, పిఆర్టీయు అన్ని సంఘాల నాయకులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. కొలిమిగుండ్ల మండలంలో కోరుమన్‌పల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుని ్న అదే గ్రామానికి చెందిన టిడిపి పార్టీ నాయకునిగా చలమాలని అవుతూ బెదిరింపులకు పాల్పడడం తీవ్ర అమానుషమని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని కాదని ఈప్రభుత్వాన్ని మేం అధికారంలోకితెచ్చిన ఘనత ఉద్యోగ ఉపాధ్యాయులదే అన్నారు. టిడిపి పార్టీకి చెందిన ఆ వ్యక్తి డీలర్ కూడ కావడంతో బియ్యం బస్తాలు పాఠశాలలో వేసేందుకు ఆ ఉపాధ్యాయుడు అనుమతించకపోవడంతో అసభ్యపదజాలంతో బూతులు తిట్టడం, దూషించడం తగదనా ్నరు. ఆర్అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్థన్ దృష్టికి సంఘాల నాయకులు తీసుకెళ్లారు. మంత్రి జరిగిన సంఘటన దృష్టిలో వుంచుకొని అతనిపై కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. ఆగ్రామానికి చెందిన విజయభాస్కర్‌రెడ్డి అనే టిడిపి నాయకుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సఖ్యతగా మెలగాలిః** జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు ఉపాధ్యాయులతో సఖ్యతగా నడుచుకోవాలని ఒకరినొకరు సామరస్యంగా ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఏవరైన కూడ ప్రైవేట్ పరమైన బియ్యం బస్తారు, సిమెంటు బస్తాలు వేయకూడదన్నారు. బియ్యం వేసుకుంటానని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ వర్లుతో అనగా పై అధికారి అనుమతి అడుగుతానని అన్నాడని అంతలోనే అతను దూషించడం, దుర్భాషలాడడం,అవమానించడం జరిగిందన్నారు. మంత్రి కూడ ఇంటువంటి సంఘటనలు జరిగినప్పుడు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు డిఈఓ పేర్కొన్నారు.

## 117 జీవోను రద్దు చేయాలి

**బేతంచెర్ల, జూలై 5, ప్రభాతవార్త:** విద్యా వ్యవస్థలో పట్టుకొమ్మగా ఉన్న ప్రాథమిక విద్యను ఉన్నత పాఠశాలల్లో కలుపుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 117 జీవోను రద్దు చేయాలని పీఆర్టీయూ అధ్యక్షులు టి.వి.శ్రీనివాసులు, కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పీఆర్టీయూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలన్ని ఉపసంహరించుకుని ప్రాథమిక విద్యకు న్యాయం చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఐఆర్‌ను త్వరగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అమ్మకి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే వర్తింపజేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ స్టేట్ సెక్రటరీ దానమయ్య, జిల్లా కౌన్సిలర్ నాగసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు సురేంద్రనాథ్‌రెడ్డి, హరికృష్ణ, శంకర్ నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన పురుగుల మందుల దుకాణాలు తనిఖీ

**చాగలమర్రి, జూలై 5, ప్రభాతవార్త:** స్థానిక చాగలమర్రి పట్టణంలోని శ్రీ లక్ష్మివెంకటసాయి సీడ్స్, న్యూ ఎస్వీ ఏజెన్సీస్ విత్తన, ఎరువుల, పురుగుల మందుల దుకాణాలను వ్యవసాయ కమిషనర్ కార్యాలయ ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీఏ సుబ్బయ్య, ఆళ్లగడ్డ ఏడీఏ రాంమోహన్‌లు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లోని బిల్లు పుస్తకాలను, స్టాక్‌ను పరిశీలించారు. ఈ తనిఖీల్లో శ్రీ లక్ష్మివెంకటసాయి సీడ్స్ దుకాణం నందు రూ.78వేలు, ఎస్వీ ఏజెన్సీస్ నందు రూ.3లక్షల విలువైన విత్తనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో ప్రస్తుత అమ్మకాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పురుగు మందుల, విత్తనాల డీలర్లు వారి దగ్గర నిలువ ఉన్న స్టాక్‌కు సరైన పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. బిల్లులు లేకుండా ఎటువంటి అమ్మకాలు నిర్వహించిన దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి పురుగు మందు, విత్తనాలకు బిల్లులు ఇవ్వాలన్నారు. నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఏవో రంగనేతాజీ, ఆళ్లగడ్డ టెక్నికల్ ఏవో నాగేంద్ర ప్రసాద్, ఆయా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**జూపాడుబంగ్లా, జూలై 5 ప్రభాతవార్త :**

జూపాడుబంగ్లా టైలర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే జయసూర్యకు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో చేయూత కింద నగదు ఇవ్వకుండా అర్హులైన ప్రతి టైలర్లకు ఆదరణ పథకం కింద ఉచితంగా కుట్టుమిషన్ అందజేయాలని, కంటి చూపు, నరాల వ్యాదులతో భాదపడుతున్న వారికి ప్రభుత్వం అరోగ్యభీమా కింద ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించాలని పలుమారులు వినతి ప్రతాలు అందజేసినా ఫలితం లేదన్నారు. గతంలో టైలర్లకు విద్యుత్ చార్జీలు లేకుండా చూస్తామని చంద్రబాబు చెప్పారని, ఆ హామీ అమలు చేసి ఆదుకోవాలని కోరారు. కాలానుగుణంగా టైలర్ పని నేర్చుకునే వారు కరువైయ్యారని అన్నారు. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న రెడీమెడ్ దుస్తులకు డిమాండ్ ఉంటుందని అన్నారు. దీంతో సామాన్య కుటుంబం బట్టలు కొనె పరిస్థితి ఉండదని అన్నారు. ప్రభుత్వం టైలర్ల సమస్యలనుపరిష్కరించి, వారి కుటుంబాలకు కార్పోరేషన్ ద్వారా వడ్డీ లేకుండా రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఖచ్చితంగా టైలర్ల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా క ృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టైలర్ల సంఘం నాయకులు నజీర్,పెద్ద మద్దిలేటి,మధు నాగన్న, ఛాంద్‌భాష, చంద్ర సుందర్ రాజు, ఖాశీమ్, విక్రమ్, రహిమాన్, తిరుపాలు, ఎస్ఎండి సలాం,రామక ృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దేవనకొండ,జూలై 5,ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి కళ్యాణ్,మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబాలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో లార్వా వ్యాప్తి చెందకుండ అబేట్ ద్రావణం పిచికారి చేయడం జరిగిందన్నారు. అలాగే డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక స్కూల్ విద్యార్థులతో గ్రామంలో సీజనల్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి,ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాభోగేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం



**గడివేముల, జూలై05, ప్రభాతవార్త;** ప్రతినెలా వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో శుక్రవారం రుద్రాభిషేకం, రుద్ర హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గా భోగేశ్వరస్వామికి ఏకాదశి రుద్రాభిషేకం, రుద్ర హోమాలు ఘనంగా జరిగాయి. అన్న, తీర్థప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పంచామృత కోనేర్లలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామానుజన్, ఆలయ అర్చకులు శశ్యంసుందర్శర్మ, ఆలయ సిబ్బంది రమణ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

– తెదేపా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి



**ఆలూరు,జూలై 5,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను తీర్చాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకు ఫిర్యాదు చేసినట్లు తెదేపా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో తాగునీరు 16రోజులకోసారి సరఫరా అవుతుండడంతో తాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పక్కనే ఎల్ఎల్‌సి కాలువల ద్వారా ఎస్ఎస్‌ట్యాంకులకు నీరు వదిలినా నీటి సమస్య ఎందుకు తీవ్రంగా ఉందని ఇప్పటికైనా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ, సర్పంచ్‌లు,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సమన్వయం చేసుకుని వారానికి ఒకసారి నీరు సక్రమంగా సరఫరా అయ్యేవిధంగా చూడాలని ఆయన కోరారు.

## ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు కోర్సులు

– ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్



**ఆలూరు,జూలై 5,ప్రభాతవార్త:** ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ తెలిపారు శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలూరులో డిగ్రీ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి బిఏ(హిస్టరీ) మాత్రమే ఉండేదని ఇతర కోర్సుల కోసం విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లేవారన్నారు. విద్యార్థి సంఘాలు,ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఈ ఏడాది విద్యాసంవత్సరానికి గాను 2అదనపు కోర్సులు బికాం కంప్యూటర్స్,బిఎస్‌సి జువాలజీ కోర్సులు ప్రవేశపెట్టేందుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నెల 10వ తేదీ లోగ అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బిఏ(హిస్టరీ) గ్రూపులో 40,బికాం కంప్యూటర్స్‌లో 60,బిఎస్‌సి జువాలజీలో 40సీట్లు ఉన్నాయనానరు. మూడు విడతల్లో సీట్లను భర్తీ చేస్తామన్నారు. అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ కోరారు.

## జిల్లా ఎస్‌పి నుండి ప్రశంసపత్రం అందుకున్న ఎస్ఐ పెద్దయ్య నాయుడు

**హొళగుంద,జూలై 5,ప్రభాతవార్త**




2024సాధారణ ఎన్నికల్లో హొళగుంద మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసిన హొళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడుకు జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ ఐపిఎస్ ప్రశంసపత్రం అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్ఐ పెద్దయ్య నాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలన్నారు. ఏదైన సమస్య ఉంటే గొడవలకు వెళ్లకుండ సామరస్యంగా పెద్దమనుషుల సమక్షంలో పరిష్కారం చేసుకుని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనే విధంగా చూడాలని సూచించారు. అలాగే తమ పిల్లలను బాగా చదివించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ ప్రశంసపత్రం తనపై మరింత భాద్యతను పెంచిందన్నారు.

## విత్తన,ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు



**ఆదోని,జూలై 5,ప్రభాతవార్త**

ఆదోని మండలంలో విత్తన,ఎరువుల దుకాణాల యందు వ్యవసాయ కమీషనర్ ఆదేశాల మేరకు వ్యవసాయ,విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ వారి ఆద్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు వి హనుమంతరావు,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు క్రోసూరు,పి చంద్రశేఖర్‌రెడ్డిలు తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. ఇందులో భాగంగా శ్రీ భీమేశ్వర ఫర్టిలైజర్స్ నందు స్టాట్ బుక్‌కు మరియు ఈపాస్ మిషన్ నందు పొందుపరిచిన నిల్వల యందు తేడాలు ఉండడం వల్ల రూ.5,88,520లు విలువగల రసాయనిక ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది. భువనేశ్వరి సీడ్స్ నందు రూ.22,61,941లు విలువగల రసాయనిక ఎరువుల అమ్మకాలను తాత్కాలిక నిలుపుదల చేశారు. అంతేకాక భూవనేశ్వరి సీడ్స్ సెంటర్ నందు రూ.2,46,240లు విలువగల బిటి పత్తి విత్తనాలను మరియు గీతా హైబ్రిడ్ సీడ్స్ నందు రూ.1,07,700లు విలువ కలిగిన కూరగాయ విత్తనాల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది. అలాగే నవత ట్రాన్స్‌పోర్ట్ మరియు ఎస్ఆర్ఎంటి ట్రాన్స్‌పోర్టు నందు కూడా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమార్‌రెడ్డి,సహాయ సంచాలకులు అరుణ కుమారి పాల్గొన్నారు.

## దేవరగట్టు మాలమల్లేశ్వరుడికి అమావాస్య పూజలు

**హొళగుంద,జూలై 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం అమావాస్య కావ దంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు పంపన్నస్వామి,మహేష్ స్వా మిలు స్వామి వారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళారతి తదితర పూజలు చేశారు. కొంతమంది భక్తులు ప్రతి మెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిటకిటలాడింది.



## విచారణ జరిపి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి



**ఆలూరు, జూలై 5, ప్రభాతవార్త :** జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి మాదాసి-మాదారి కురువ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని మాదాసి-మాదారి కురువ స్టేట్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మణేకుర్తి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఆలూరులో తహశీల్దార్ చంద్రశేఖర్‌కు ఆయన వినతిపత్రం అందచేస్తూ మాట్లాడుతూ ప్రభుత్వం సుమోటోగా జారీ చేస్తున్న కుల ధృవీకరణ పత్రంలో కురువ అని పిలవబడే కురువ కులస్తులను ఎస్‌సి కుల జాబితాలో 31లో ఉన్న మాదాసి-మాదారి కురువగా ఉన్నట్లుగా గుర్తించి కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలన్నారు. ఆలూరు మండల పరిధిలోని మణేకుర్తి గ్రామంలో విఆర్‌ఓ విచారించకుండ విఆర్‌ఏ అని చెప్పుకునే వ్యక్తితో గ్రామప్రజలకు వివరంగా చెప్పకుండ వివిధ పథకాల కొరకు మభ్యపెట్టి కురువ అని పిలవబడే కులస్తుల నుండి ఆధార్, రేషన్ కార్డులు తీసుకెళ్లి రెవెన్యూ కార్యాలయంలో బిసి కురుబ/కుర్మగా అప్‌లోడ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున అప్‌లోడ్ చేసిన వాటిని రిజెక్ట్ చేసి గ్రామస్తులను మభ్యపెట్టిన విఆర్‌ఓ, విఆర్‌ఏలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయ, సురేష్, లక్ష్మికాంత్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి-మాదారి కురువలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**హొళగుంద, జూలై 5, ప్రభాతవార్త :** జిల్లాలోని నందవరం మండలం జొహరాపురంలో మాదాసి-మాదారి కురువ సామాజిక వర్గం వారిపై దాడి చేసిన అగ్రవర్ణాల నింధితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆలూరు తాలుక మాదాసి కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాదాసి-మాదారి కురువ సంఘం తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మండల సలహాదారుడు శేషప్ప, మాదాసి కురువ సంఘం యువ నాయకుడు బసవరాజు, కనకశ్రీ యూత్ నాయకుడు ఎస్‌కె గిరి, మాదాసి కురువ సంఘం మండల అధ్యక్షుడు పంపాపతి, చిన్నహ్యాట మాజీ సర్పంచ్ వీరభద్రప్పలు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నందవరం మండలం జొహరాపురం గ్రామస్తులను వేటకొడవళ్లతో దాడి చేసిన అగ్రవర్ణాల వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పొలం విషయంలో కురువ మల్లేష్, కురువ నాగేంద్ర, కురువ పరమేష్, మహిళలు సరస్వతమ్మ, పెద్ద రాములమ్మ, కురువ సామాజిక వర్గానికి చెందిన వారు పొలం విషయంలో అగ్రవర్ణాలకు చెందిన సంజీవరెడ్డి, బాలురెడ్డి, అర్జున్‌రెడ్డి, రాఘవరెడ్డి, రామకృష్ణరెడ్డి తదితరులు కొడవళ్లు, రాడ్లు, కర్రలతో దాడి చేశారని ఆరోపించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్‌పిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాదాసి-మాదారి కురువ సంఘం సహాయ కార్యదర్శి గాది, సంఘం నాయకుడు గాదిలింగప్ప, మండల ఉపాధ్యక్షులు రవి, సంఘం సలహాదారుడు రామాంజనేయులు, డాక్టర్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి మైలారి, జాతీయ సంగొల్లి రాయన్న సంఘం ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మంజునాథ్, మాదాసి కురువ కమిటీ మెంబర్ గోపాల్, సిద్దప్ప, నరేగల్ల ఆలూరు తాలుక, మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 8న బిజెపి విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం



**కర్నూలు విద్య, జూలై 5, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం జూలై 8న రాజమండ్రిలో జరగనుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం కర్నూలు నగరంలోని 46వవార్డు నరసింహారెడ్డి నగర్ బిజెపి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ భవిష్యత్తు ప్రణాళికలు, పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతూ ఏపీలో భారతీయ జనతాపార్టీ బలపడేందుకు సన్నద్ధం అవుతన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళినాయుడు, బిజెపి కోడుమూరు కన్వీనర్, వేల్తుల గోపాల్ పాల్గొన్నారు.

## ఘనంగా రోడ్డు భవనాల శాఖ మంత్రి జన్మదిన వేడుకలు



**కోవెలకుంట్ల, జూలై 5, ప్రభాతవార్త :** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి జన్మదిన వేడుకలు కోవెలకుంట్ల ఘనంగా నిర్వహించి అసుపత్రిలో రోగులకు, పండ్లు పంపినీ చేశారు. శుక్రవారము రోడ్డు భవనాల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి జన్మదినమును పురస్కరించుకుని కోవెలకుంట్ల పట్టణంలోని శ్రీరాంగనరులో గువ్వలసుబ్బారెడ్డి గడ్డంరామకృష్ణారెడ్డి మురళీ, పెనుగొండ రాజశేఖరు, లాయరు అంజనేయులు, లాయరు శ్రీకాంత్, గుండయ్య, నాగేంద్ర నేతృత్వంలో శ్రీరామ దేవాలయంలో పూజలు చేసి అనంతరము అక్కడే వందలాదిమంది తెలుగు తమ్ముళ్ల మద్యన కేక్ కట్ చేశారు. అనంతరము మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి స్థానిక ప్రభుత్వం అసుపత్రికి చేరుకుని అక్కడి రోగులకుప ండ్లు, బ్రెడ్లు పంపినీ చేశారు.

## మహిమాన్వితుడు.. గంజహాళ్ళి బడేసాహెబ్



**గోనెగండ్ల జూలై 5 ప్రభాతవార్త :** కులమతాలకు అతీతంగా..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిలుతున్న గంజహాళ్ళి బడేసాహెబ్‌స్వామి వారికి ప్రతి అమవాస్య, ప్రతిగురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువారం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ఫాతేహాలు నిర్వహించుకోని రాత్రి నిద్రా చేస్తే మంచిదని భక్తులు నమ్ముతరు. మహత్మ బడేసాహెబ్‌స్వామి చిన్న వయస్సు నుంచే నమ్మశక్యం కాని మహిమలు చూపించేవారని భక్తులు పెర్కొంటారు. బడేసాహెబ్‌స్వామి తాను ఉన్నచోటి ను ంచే ప్రముఖ్య పుణ్యక్షేత్రలను భక్తులకు చూపించే వారని ,ఎన్నో మహిమలు చుపించి భక్తులను మైమరింపిచేవారని దర్గా పీఠధిపతులు గ్రామా పెద్దలు తెలిపారు. ఇక్కడకి వచ్చే వేలది భక్తులకు ప్రతి గురువారం ఉచితంగా అన్నదానం కార్యక్రమం చెపడుతారు. అలాగే ప్రతి అమవాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నాట్లు దర్గా నిర్వహకులు తెలిపారు.

## పరీక్ష క్యాలెండర్‌ను విడుదల చేసిన విద్యాశాఖ

**నంద్యాల విద్య, .జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జూన్ 13న ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించారు. ఈ అకాడమిక్ విద్యాసంవత్సరంలో పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. ఇందులో భాగంగా ఈనెల 31న ఫార్మటివ్ అసిస్‌మెంట్-1 పరీక్షను సెప్టెంబరు 30న ఫార్మటివ్ అసిస్‌మెంట్-2 పరీక్షను అక్టోబరు 21 తేది నుంచి 28వ తేది వరకు క్వార్టలి పరీక్షలైన సమ్మిటివ్ అసిస్‌మెంట్-1 పరీక్షలు, డిసెంబరు 17న ఫార్మటివ్ అసిస్‌మెంట్-3 పరీక్షను వచ్చే ఏడాది జనవరి 29న ఫార్మటివ్ అసిస్‌మెంట్-4 పరీక్షను, వచ్చే ఏడాది ఏప్రిల్ 9 నుంచి 19 వరకు సమ్మెటివ్-2 పరీక్షలను, పదవతరగతి విద్యార్థులు ప్రిఫైనల్ పరీక్షలను వచ్చే ఏడాది ఫిబ్రవరి 28న నిర్వహిస్తారని పదవతరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చిలో పరీక్షలు నిర్వహిస్తారని అందుకు విద్యార్థులను సమాయత్తం చేయాలని అధికారులకుఅదేశిస్తు రాష్ట్ర పరీక్షల బోర్డు డైరెక్టరు దేవేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేసినట్లు డిఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## జాతీయ రహదారి స్థల సేకరణకై కొలతలు

**పాములపాడు, జూలై 5, ప్రభాతవార్త:** జాతీయ రహదారి 340సి నిర్మాణ పనుల్లో భాగంగా స్థల సేకరణకై శుక్రవారం పాములపాడు పెట్రోల్ బంకు సమీపంలో కొలతలు చేపట్టారు. నేషనల్ హైవే జేఈ వైద్యనాథ్ మండల సర్వేయర్ భాస్కర్, విఆర్‌ఓ ముర్తుజా వలి, జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి అదనంగా స్థలం కావాల్సి ఉండగా రైతులకు సంబంధించిన పొలాల్లో కొలతలు వేసి గుర్తులు నమోదు చేశారు. ప్రస్తుతం 60 మీటర్ల వెడల్పుతో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే అదనంగా స్థలం అవసరం కావడంతో మళ్లీ కొలతలు వేస్తున్నట్లు నేషనల్ హైవే అధికారులు తెలిపారు. రహదారి నిర్మాణంలో ఎంత స్థలం కోల్పోవాల్సి వస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## మంత్రి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ఆటవస్తువులు, స్వీట్ల పంపిణి





**అవుకు, జూలై 5, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుల అధ్వర్యంలో విద్యార్థులకు ఆటవస్తువులను, స్వీట్లను పంపిణి చేశారు. పట్టణంలోని కస్తూరిభా బాలికల పాఠశాలలో విద్యార్థులకు వాలీబాల్, టెన్నిస్ కిట్, త్రాగునీటి కొరు వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. అలాగే విద్యార్థులతో కలిసి మంత్రి పుట్టినరోజు వేడుకలను కేక్ కట్‌చేసి స్వీట్ల పంపిణి చేశారు. అదేవిధంగా స్థానికవసతి గృహంలో విద్యార్థులకు స్వీట్ల పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో తిరుమలనాయక్, నీలి భాస్కర్, శ్రీనివాసులు, గుర్రాల లక్ష్మీనారాయణ, డాన్ సూరి, మెకానిక్ మల్లి, గుర్రప్ప, శ్రీకాంత్, మహేంద్ర, వెంకటేష్, సుబ్బరాయుడు, అఫ్రిద్, గురువయ్య, జే శివుడు, రాజు, మహేష్, ఆశోక్, శివచంద్ర, రవికుమార్, చిన్నకంబగిరి, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట సిల్వర్‌జూబ్లి కళాశాల విద్యార్థుల నిరసన

**కరూ ్నలు విద్య, జూలై 5, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఉన్న క్లస్టర్ వర్శిటి పరిధిలోని సిల్వర్‌జూబ్లి కళాశాలకు చెందిన విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. ఈసందర్భంగా విద్యార్థి సాయి ఉదయ్, నవీన్, శ్వేత మాట్లాడుతూ వసతి గృహంలో నాణ్యమైన భోజనం పెట్టడం లేదంటూ అవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంలో రోగాలబారీన పడుతున్నామని వాపోయారు. గత నాలుగు సంవత ్సరాల నుండి ఇదేపరిస్థితి ఉందని అవేదన వ్యక్తం చేశారు. వర్శిటీ వీసి డివిఆర్ సాయి గోపాల్‌కు ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్‌కు సమస్యలు విన్నవించినప్పటికి పరిష్కారం కాకపోవడంతో నిరసన చేస్తునా ్నమని పేర్కొన్నారు. మెస్‌లో ఫుడ్ అనేది సరిగా ఉండదు. తినే అన్నంలో పురుగులు, బొద్దింకలు, వెంట్రుకలు వస్తున్నాయి. ఒకపూట కూడ అన్నం సరిగా ఉండడం లేదు. వచ్చే కూరగాయాలు, దినుసులు బాగలేవు, హాస్టల్‌లోల బాత్‌రూంలు సరిగా లేవు, బాత్‌రూంలకు డోర్‌లు సరిగాలేవు. 98 మందికి మూడువాష్ రూంలు మాత్రమే వాడకంలో ఉన్నాయి. హాస్టల్ వార్డన్‌ను తీసివేయాలి. వాచ్‌మెన్ కూడ సరిగా లేడు వారు ఎలాంటి రక్షణ కల్పించడం లేదు. హాస్టల్‌లో ఉన్న గడ్డి చెత్త విద్యార్థులతోనే తీయిస్తున్నారు. దీంతో విద్యార్థులు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఈకార్యక్రమంలో సచిన్, భరత్, షణ్ముఖ, నవీన్, బాలకృష్ణ, సాధిక్, కిశోర్, మంజూ, శ్రావణి, సుప్రియ, శ్వేత రమ తదితరులు పాల్గొన్నారు.

## బ్లెడ్ క్యాన్సర్‌కు యశోధ ఆసుపత్రిలో మంచి చికిత్స అందిస్తున్నాం




**కర్నూలు హాస్పిటల్, జూలై 5, ప్రభాతవార్త:** బ్లెడ్ క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదని సరైన చికిత్స అందిస్తే ప్రాణపాయం నుంచి బయటపడవచ్చని హైదరాబాద్ హైటెక్ సిటి యశోధా ఆసుపత్రి డా.గణేష్ జైషేత్వార్ కర్నూలులో అన్నారు. ప్రపంచ రక్త మజ్జ మార్పిడి అవగాహన మాసం సందర్భంగా బ్లెడ్ క్యాన్సర్‌పై కర్నూలులో మీడియా సమావేశంలో డా.గణేష్ మాట్లాడారు. బ్లెడ్ క్యాన్సర్‌లు లుకేమియా, లింఫోమా, మల్టీపుల్ మైలోమా అని మూడు రకాలుగా ఉంటాయని డాక్టరు తెలిపారు. అన్నిరకాల బ్లడ్ క్యాన్సర్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ విధానంలో చికిత్సచేయవచ ్చని డాక్టర్ గణేష్ తెలిపారు. యశోధా ఆసుపత్రిలో 500 బోన్ మా ్యరో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా 92శాతం అపరేషన్లు విజయవంతం అయ్యాయని ఆయన తెలిపారు. కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు పేషెంట్లకు రక్తక్యాన్సర్ చికిత్స అనంతరం పూర్తిగా కోలుకున్నారని డాక్టర్ గణేష్ జైషేత్వార్ తెలిపారు. రక్తక్యాన్సర్‌తో పాటు ఎలాంటి క్యాన్సర్ వ్యాధులు రాకుండా ఉండాలంటే మంచి ఆహారం, ప్రతిరోజు వ్యాయామం, యోగా చేయాలని దీనితో పాటు జంక్ ఫుడ్ తినకూడదని డాక్టరు తెలిపారు. పేషెంట్ రాముడు మాట్లాడుతూ తనకు యశోధా ఆసుపత్రిలో డా. గణేష్ మంచి చికిత్స అందించినందుకు పూర్తిగా కోలుకున్నానని తెలిపారు.

## ఫ్రై డే డ్రై డే కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహించండి



**కర్నూలు హాస్పిటల్, జూలై 5, ప్రభాతవార్త:** ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా ఆరోగ్యవైద్యాధికారులు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు పట్టణంలో యూపిహెచ్‌సి జోహరాపురం1 పరిధిలోని నేతాజీనగర్, యూపిహెచ్‌సి ఎన్‌టిఆర్ కాలనీ పరిధిలో జూలై 1 నుండి 31వ తేది వరకు డెంగ్యే వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా జరుగుతున్న ఫ్రై డే-డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. వై ప్రవీణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రై డే, డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యసిబ్బంది వారి పరిధిలోని వార్డులను సందర్శించి ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వలు లేకుండా పూర్తిగా తొలగించి దోమలు పెరుగుదలను అరికట్టెవిధంగా అవగాహన కల్పించాలని అదేశించారు. తద్వారా దోమల వలన వ్యాప్తి చెందు వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. ఈవివరాలను ఫ్రైడే-డ్రై డే యాప్ నందు క్రమం తప్పకుండాల అప్‌లోడ్ చేయాలని ఒకవేళ నీటి నిల్వలు గల ప్రాంతాలను గుర్తించినట్లయితే ఆ వివరాలను వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్ నందు అప్లోడ్ చేసి సంబంధిత సచివాలయ సెక్రెటరీ ద్వారా సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూడాలన్నారు. సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో నివారణ మరియు నియంత్రణ చర్యలను వివిధశాఖల సమన్వయంతో చేపట్టాలని అదేశించారు. ఈకార్యక్రమంలో డా.మౌనిక, డా.శ్రీరాములు, డి స్ట్రిక్ కమ్యూనిటి మొబిలైజర్ ప్రసాద్, శానిటరీ అసిస్టెంట్, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలి



**ఆదోనిలీగల్, జూలై05, ప్రభాతవార్త;** స్థానిక నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ సీనియర్ నాయకులు నిరంజన్‌కుమార్ అధ్యఓతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర సహాయధ్యక్షుడు సి.నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వీరచంద్రయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు వి.రమేష్‌నాయుడు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల యొక్క బదిలీలు, పదోన్నతులను వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టిందన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావాల్సిన కరువుభత్యం బకాయిలు, సరెండర్ లీవ్‌లకు సంబంధించిన సొమ్ము, పీఆర్‌సీలు బకాయిలు, ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ రుణాలు, పండగ అడ్వాన్స్‌లు రావాల్సిన సొమ్మును గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. ఉద్యోగులు సహనంతో ఓర్చుకొని ఎన్నికల సమయంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాఉలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించి ఆదుకోవాలన్నారు. 117 జీవోను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పక్షాన ఈ ప్రభుత్వం ఉందని నిరూపించుకునంఏదుకు సమస్యలతో పాటు వారికి రావాల్సిన బకాయిలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఆదోని పట్టణాధ్యక్షులు కె.రవి, ప్రధాన కార్యదర్శి ఎస్.భీమరాజు, ఎస్టీయూ నాయకులు ప్రసాద్, రాజా, సతీష్, మారయ్య, విజయ్‌కుమార్, గురురాజా, శ్రీనివాసులు, నాగేష్, రాముడు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంతగేటు వేలంలో లక్షరూపాయల ఆదాయం



**పాములపాడు, జూలై 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాముల పాడు వారాంతపు సంత నిమిత్తం శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యదర్శి తిప్పన్న వేలం పాట నిర్వ హించారు. జిల్లా పంచాయితీ అధికా రి అదేశాల మేరకు రూ.1000లు డిపాజిట్ చెల్లించి పాటదారులు ఈ వేలంలో పాల్గొన్నారు. ఈవేలంలో లక్ష రూపాయలు ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. గ్రామంలో వారాంతపు నిర్వహించే సంత నిమిత్తం ఏర్పాటు చేసిన దుకాణాలు గ్రామంలోకి వచ్చి వ్యాపారాలు చేసు కునేవారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సంతగేటు వసూలు చేయాలని వివరించారు. చెల్లించని వ్యాపారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

## ఉపాధ్యాయుడిని దుర్భాషలాడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి - ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్



**గడివేముల, జూలై05, ప్రభాతవార్త;** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కొరమానుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు వెంకటేశును దుర్భాషలాడి, దాడికి ప్రయత్నించిన గ్రామానికి చెందిన విజయభాస్కర్‌రెడ్డిని, అతని అనుచరుడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు మాట్లాడుతూ విధి నిర్వహణలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సమయంలో కొలిమిగుండ్ల మండలం కొరుమానుపల్లి గ్రామానికి చెందిన చౌకదుకాణ డీలర్ విజయభాస్కర్‌రెడ్డి పాఠశాలకు వచ్చి రేషన్ బియ్యం పాఠశాల తరగతి గదిలో భద్రపరుచుకుంటానని అడుగగా ఎంఈఓని అడుగుతానని ఉపాధ్యాయుడు చెప్పగా ఆవేశంతో డీలర్ విజయభాస్కర్‌రెడ్డి ఉపాధ్యాయుడు వెంకటేష్‌ను పత్రికల్లో రాయలేనివిధంగా బండబూతులు తిడుతూ దాడికి ప్రయత్నించి, భయభ్రాంతులకు గురి చేయడం అనాగరిక చర్య అని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదన్నారు. ఉపాధ్యాయుడు వెంకటేశులు కన్నీళ్లు పెట్టుకుని మానసికంతంగా ఒత్తిడికి గురయ్యారన్నారు. ఈ సంఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా విద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపి విజయ భాస్కర్‌రెడ్డిని, అతని అనుచరుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. లేనిపోంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గడివేముల మండలశాఖ ప్రధాన కార్యదర్శి ఎల్.బాలస్వామి, జిల్లా మహిళా కార్యదర్శి యు.కవిత, సీనియర్ నాయకులు రాంపుల్లారెడ్డి, మారెన్న, శ్రీరాములు, ఆదిశేసమ్మ, చంద్రావతి, పుష్పకుమారి, ప్రసన్నలక్ష్మి, లక్ష్మిదేవి, లలితమ్మ, మల్లికార్జునయ్య, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ వనమహోత్సవం

**నంద్యాల, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటి డైరెక్టరు ప్రాజెక్టు టైగర్ అనురాగ్ మీనన్ నంద్యాల వారి అదేశాల మేరకు 76వ వనమహోత ్సవ కార్యక్రమం ప్రభుత్వ డిపో గాజుపల్లె ఆర్‌ఎస్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆటవీ క్షేత్రాదికారి ఈశ్వరయ్య చలమ రేంజ్ అఫీసర్, ఆర్‌ఎస్‌వి సత్యనారాయణ ఫారెస్టు సెక్షన్ అఫీసర్, పి కాసిం నాయక్ ఫారెస్టు సెక్షన్ అఫీసర్, కిశోర్‌కుమార్ ఫారెసుట సెక్షన్ అఫీసరు, యలమ్మ ఫారెస్టు సెక్షన్ అఫీసర్, మరియు రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు. అటవీక్షేత్రాధికారి వారి ఆధ్వర ్యంలో ప్రభుత్వ కలప డిపో గాజులపల్లె ఆర్‌ఎస్ నందు మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమం సందర్భంగా అటవీక్షేత్రాధికారి మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని, భావి తరాలకు మంచి భవిష్యత్తునుఅందించాలని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమం అందరి సహకారంతో విజయవంతం చేయడం జరిగింది.

## నీట్, పీజీ పరీక్ష ఆగష్టు 11

**నంద్యాల విద్య, జూలై 5, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నీట్, నెట్ పరీక్షలను కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసిన సంగతి తెలిసింది. నీట్ పీజీ 2024 పరీక్షను ఆగష్టు 11న నిర్వహించనున్నట్లు ఎన్‌టిఏ నిర్ణయించింది. రెండు సిఫ్ట్‌లలో ఈపరీక్ష నిర్వహించబడుతుందన్నారు. సంబంధిత వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను తెలుసుకోవాలన్నారు. నీట్ పేపర్ లీకేజిపై దేశవ్యాప్తంగా వివాదం నెలకొనడంతో గత 23న జరగాల్సిన నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. ఈపరీక్షను నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా అధికారులు చర్యలు చేపట్టనున్నారు. కొన్ని లక్షల మంది నీట్ పీజీ పరీక్ష కోసం ఎదురుచుస్తున్నారు. పరీక్షకు సంబంధించి అధికారులు అన్నిఏర్పాట్లు చేశారు.

## అంకాళమ్మవారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై05, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహిం చడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అబి షేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమా ర్చనలు జరిపించ బడా ్డయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయా నికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11, Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Black Gram PU 31 & T 9, Green Gram IPM 2-14 and Paddy BPT 5204 & RNR 15048 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 06.07.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 26.07.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 26.07.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2024-25/
Date: 05.07.2024

Regional Manager
National Seeds Corporation
Secunderabad

